
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,


# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 1 మార్చి 2026


# సామాజిక భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

పుట్టపర్తి, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

పేదల సామాజిక భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పేదలకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది అందులో భాగంగా విజయవాడలో శాసనసభ సమావేశాల్లోను, క్రీడల్లోనూ విరామం లేకుండా పాల్గొని విజయవాడ నుంచి రోడ్డు మార్గాన అనంతపురం కు వాహనంలో రావడం వల్ల కొంత అస్వస్థతకు గురయ్యారు. దీంతో చివరి నిమిషంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు కాలేకపోయారు. దీంతో శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 20 మాసాల్లోనే పేదలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీకి రూ.57 వేల కోట్లకు పైగా డబ్బులు ఖర్చు చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెల సామాజిక పెన్షన్ల కోసం 62 76,322 మందికి మొత్తం 2725.79 కోట్లు పెన్షన్ల కోసం ప్రభుత్వం వెచ్చిస్తోందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల ఒకటో తారీఖున ఇచ్చే వేతనాల తరహాలోనే ఆదివారం సెలవు అయినప్పటికీ ఒక్కరోజు ముందుగానే పేదలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను క్రమం తప్పకుండా అందిస్తోందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు ఏనాడైనా ఒక్కరోజు ముందుగా పెన్షన్లు ఇచ్చిన చరిత్ర ఉందా అని వైసీపీ నేతలను మాజీమంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని అభివర్ణించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ లోని పెద్ద కమ్మవారిపల్లి ,మున్సిపల్ కార్యాలయం ,కర్ణాటక నాగేపల్లి ,రాయలవారిపల్లి, ఎనుములవారిపల్లి, బ్రాహ్మణపల్లి ,బీడుపల్లి, బీడు పల్లి తండా, బడే నాయక్ తండా ,జగరాజుపల్లి గ్రామాల్లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేపట్టారు.

పెద్ద కమ్మవారిపల్లి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి టీడీపీ నేతలు ఘన స్వాగతం.

పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డికి పెద్ద కమ్మవారిపల్లి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇటీవల కుమార్తెకు వివాహం చేసిన గోవిందప్ప ఇంటికి



వెళ్లి నూతన వధూవరులు నిఖిల్ వెడ్స్ తరుణ్ లను మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీర్వదించారు. అలాగే మాదినేని రామ్మోహన్ ,ధరణి నివాసాలకు వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట డిజిటల్ ఆన్ లైన్ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి.

పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మెప్మా వారి ఆధ్వర్యంలో రూ.3 లక్షల తో శ్రీసాయి యశోద స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిజిటల్ ఆన్ లైన్ కేంద్రాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి ఒక్కరు ఈ డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో డిజిటల్ సేవలు కొనసాగుతాయని వీటిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ కూటమి పార్టీల నాయకులు పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి టిడిపి నాయకులు గంగాధర్ నాయుడు, పిఏసిఎస్ చైర్మన్ వెంకట రాముడు, టిడిపి యువ నాయకుడు సురేష్ , కౌన్సిలర్లు కోళ్ల రమణ, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి పార్టీల నాయకులు సురేష్ చౌదరి ,కృష్ణ ప్రసాద్,మురళి, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో పెన్షన్ వల్ల ఉపయోగం ఉందా, ఒకటవతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, మార్చి నెల ఒకటవతేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే 28వ తేదీనే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇందులో జూటూరు పెద్దక్క అనే డయాలసిస్ లబ్ధిదారురాలికి పెన్షన్ కింద 10 వేల రూపాయలను, బండి రోగప్ప అని లబ్ధిదారుడికి వృద్ధాప్య పెన్షన్ 4,000, బండి లక్ష్మీదేవి అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను, పి.సింహకు వికలాంగుల పెన్షన్ 6,000 రూపాయలు, జూటూరు కొండమ్మకి వితంతు పెన్షన్ 4 వేల రూపాయలను, కుమ్మర బాలాంజనేయులు అనే లబ్ధిదారుడికి వికలాంగ పెన్షన్ 6,000 రూపాయలు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ అందజేయడం పట్ల లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మోహన్ కుమార్, ఎంపిడిఓ దివాకర్, గ్రామ సర్పంచ్ సావిత్రి, ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, ఆర్ఐ సందీప్, మండల సర్వేయర్ రఘు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## కేజీబీవీలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం








- ఆత్మకూరు కేజీబీవీ లో సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్న ప్రిన్సిపల్
- పాఠశాలలో విద్యార్థినిలు చక్కగా విజ్ఞాశాస్త్ర ప్రయోగా ప్రదర్శనలు
- భౌతిక శాస్త్రంలో సృజనాత్మకత ఉంటే దేనినైనా సాధించగలం




ఆత్మకూరు, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని శనివారం రోజున కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ లీమారోస్ అధ్యక్షతన టీచర్లు మరియు విద్యార్థినీలతో కలిసి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లీమారోస్ మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకులు వైజ్ఞానిక రంగంలో ఏకైక నోబెల్ బహుమతి గ్రహీత చంద్రశేఖర్ వెంకట రామన్ చిత్రపటానికి లీమారోస్ వారి సిబ్బంది పూలమాల వేసి ఆయనను స్మరించుకున్నారు. అనంతరం భౌతిక శాస్త్రంలో ఆయన ప్రయోగించిన అద్భుతమైన అపారమైన సేవ గుర్తు చేసుకున్నారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థినిలు వివిధ రకాల సైన్స్ విజ్ఞాన శాస్త్ర విడిభాగాల ఉత్పత్తుల ఉపయోగించి సైన్స్ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన (ప్రాజెక్ట్ వర్కులు) విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులను, ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. భౌతిక శాస్త్రంలో ప్రతి విద్యార్థినిలు సైన్స్ లో ఆలోచన, మేధాశక్తి,గట్టి పట్టుదల, కృషి సృజనాత్మకత ఉన్నప్పుడే పెద్ద పెద్ద సైన్స్ విజ్ఞాన ప్రయోగాలు విజయవంతంగా చేయగలరని భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర వెంకటరామన్ స్ఫూర్తితో ప్రతి విద్యార్థిని సైన్స్ ప్రాజెక్టులలో పరిశోధిస్తూ ప్రయోగాలతో విజయాలకు నాంది పలికి దేశానికి ఆదర్శం కావాలని ఆమె అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కేజీబీవీ పాఠశాలలో భౌతిక శాస్త్రంలో సైన్స్ ప్రాజెక్టు వర్కుల ప్రయోగాలలో విద్యార్థినిలకు భౌతిక శాస్త్రం సైన్స్ లో ఉత్తమ విద్యా బోధనతో తర్ఫీదునిచ్చిన టీచర్లను, విద్యార్థిని తల్లిదండ్రులు ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ లీమారోస్, టీచర్లు , విద్యార్థినీలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ని కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కలిశారు. మార్చి 4న ముఖ్యమంత్రి చంద్రబాబుతో అనంతపురం జిల్లా నేతల సమావేశం ఉన్న నేపథ్యంలో ఆమె కలెక్టర్ తో ప్రత్యేకంగా కలిశారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల్లోని సమస్యల గురించి కలెక్టర్ కు వివరించారు. జిల్లాల వారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీలతో కలిసి సమీక్ష నిర్వహిస్తున్న సందర్భంగా మూడు మండలాల సమస్యల గురించి చర్చించారు. అనంతపురం రూరల్ మండల కాలనీల పరిధిలో ప్రవహించే నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి రూ.40 కోట్లు, జల జీవన్ మిషన్ నిధులతో పీఏబిఆర్ నుంచి నిర్మిస్తున్న పైప్ లైన్ కు సంబంధించిన పెండింగ్ బిల్స్ క్లియరెన్స్ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి పలు చెరువులకు నీరందించే అంశం గురించి కూడా చర్చించారు. ఆత్మకూరు మండలంలోని హంద్రీ నీవా ప్రధాన కాలువ నుంచి అదే మండలంలోని పీఏబీఆర్ కుడి కాలువకు లింక్ కెనాల్ ఏర్పాటు చేసే అంశం గురించి సునీత, శ్రీరామ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కాల్వల అనుసంధానం ద్వారా రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని 50 చెరువులకు సాగు నీరు అందించే అవకాశం ఉందన్నారు. పండమేరు వాగు పై బ్రిడ్జి, రేమాండ్స్ సంస్థ ఏర్పాటును వేగవంతం చేయడం, పలు రోడ్ల నిర్మాణాలు, పండమేరు, పంపనూరు ఆలయాల వద్ద టూరిజం పార్కుల ఏర్పాటు గురించి చర్చించారు. వీటిన్నింటిపై ఇప్పటికే ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖల మంత్రులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. సీఎంతో భేటి అయిన సమయంలో మీ ద్వారా నివేదిక ఇవ్వాలని కోరారు. అలాగే ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్ తో ఈ అంశాల గురించి మేము మాట్లాడామని తమరు కూడా చర్చించాలని కోరారు. అన్ని అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి.. నిధులు వచ్చేలా చూస్తామని కలెక్టర్ అన్నారు. మరోవైపు ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుంచి స్మశానానికి వెళ్లే దారి పరిష్కారం, రోడ్డు నిర్మాణం గురించి ప్రత్యేకంగా వినతి పత్రం అందజేశారు. ఎవరైనా చనిపోతే.. మృతదేహాన్ని తీసుకెళ్లాలంటే.. వర్షపు నీటిలో వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. అక్కడ సి.సి రోడ్డు, డ్రైన్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని కలెక్టర్ కు వివరించారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ ఓ.ఆనంద్ ఎమ్మెల్యే సునీతకు హామీ ఇచ్చారు..

## గుమ్మేపల్లి లో ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

శింగనమల, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దేగల లలితమ్మ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మార్చి 1వ తేదీ న ఆదివారం కావడంతో కావడంతో ఒక్కరోజు ముందుగా అనగా ఫిబ్రవరి 28 నే శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సింగనమల గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందు 28వ తేదీన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఈ రోజు ఉదయం 6 గంటల నుండి వృద్ధులకు దివ్యాంగులు వితంతులకు ఇంటింటికి పింఛన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు



దేగల నారాయణస్వామి కురుబ ఓబుళపతి వడ్డే రామాంజనేయులు దేగల లక్ష్మయ్య ఓబులేసుకురుబ ఓబుళపతి ఎర్రిస్వామి అధిరెడ్డి కురుబ శంకరయ్య బోయ నరసింహులు దేగల పెద్ద ఓబిలేసు బెస్త రంగయ్య వడ్డే నల్లప్ప సచివాలయ సిబ్బంది కేశవ నాగార్జున నవీన్ తదితరులు పాల్గొన్నారు

## జనసేన సభ్యత్వం.. భద్రతకు ప్రామాణికం... క్షేత్రస్థాయిలో జనసేన సభ్యత్వాలు నమోదు చేయాలి...

అనంతపురం, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

అనంతపురం హహుడా చైర్మన్ మరియు జనసేన నాయకులు టీ. సి. వరుణ్ ఆధ్వర్యంలో ఈరోజు ప్రొద్దుటూరు నందు గ్రామీణ స్థాయిలో పర్యటిద్దాం... జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరిద్దాం.

ఉద్యమ స్ఫూర్తితో జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదును జయప్రదం చేయండి.

ప్రొద్దుటూరు శ్రీ పత్తి శివ కళ్యాణ్ రెడ్డి, జనసేన నాయకులు శ్రీ సుంకర మురళీకృష్ణ, శ్రీ మంచి శివకుమార్, శ్రీ జిలాని భాషా ల ఆధ్వర్యంలో జనసేన ఉద్యమి సభ్యత్వ ఆత్మీయ సమావేశం...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప పార్లమెంట్ జనసేన ఉద్యమి సభ్యత్వ సమన్వయకర్త, జనసేన అనంతపురము జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ శ్రీ టి. సి. వరుణ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ లితాతంశెట్టి నాగేంద్ర గారు హాజరయ్యారు. జనసేన



నాయకులకు, వీరమహిళలకు క్రియాశీలక వాలెంటరులకు నిత్యం అందుబాటులో ఉంటా...

శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన జనసేన అనంతపురము ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీ టి.సి.వరుణ్ గారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ హుండీ లెక్కింపు




యాడికి, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. లెక్కింపు అనంతరం హుండీలో మొత్తం రూ.1,91,465 నగదు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు

## స్టార్ పారడైజ్ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



యాడికి, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
భారతీయ శాస్త్రవేత్త సివి రామన్ జయంతిని పురస్కరించుకుని యాడికిలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన శాస్త్రాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ దినోత్సవం ఉద్దేశ్యం, శాస్త్రీయ ఆలోచనా విధానం అవసరంపై అవగాహన కల్పించారు. శాస్త్ర విజ్ఞానం మన దైనందిన జీవితంలో ఎంత కీలక పాత్ర పోషిస్తుందో వివరించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ ఉత్పత్తి, సౌరశక్తి వినియోగం, జల సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సృజనాత్మకతను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యులు నాగేంద్ర, ఇలాహి, రంగతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## హనుమద్ వాహనంపై చెన్నకేశవుడు



యాడికి, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
యాడికిలో శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు హనుమద్ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రభాత వేళ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సాయంత్రం స్వామివారిని అద్భుతంగా అలంకరించిన హనుమద్ వాహనంపై పురవీధుల గుండా ఊరేగించారు. హనుమంతుని భక్తి, శౌర్యానికి ప్రతీకగా భావించే ఈ వాహనసేవ ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందని అర్చకులు వివరించారు

## ఘనంగా సివిల్ రైట్స్ డే నిర్వహణ



గుత్తి , ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
గుత్తి మండలం కొత్తపేట గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ హరిప్రసాద్ యాదవ్, ఎంపిడివో, డిప్యూటీ తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు, ఎస్సీ, ఎస్టీ అట్టడుగు వర్గాల రక్షణకు అమలులో ఉన్న చట్టాలు, సంక్షేమ పథకాలపై అధికారలు ప్రజలకు విపులంగా వివరించారు. హక్కులపై అవగాహన పెంపొందించుకొని చట్టాల ప్రయోజనాలు అందరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు.

గ్రామస్థులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చుగా, సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సామాజిక సమానత్వం, న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమం విజయవంతంగా సాగడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు






## బ్రహ్మోత్సవాల సందర్భంగా కర్రసాము పోటీలు





యాడికి, ఫిబ్రవరి 28(అనంత ప్రభ )
శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జేసీ ఫ్యామిలీ, గ్రామ పెద్దలు మరియు భక్తాదుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో కర్రసాము పోటీలు ఘనంగా నిర్వహించారు. ఉత్సాహభరితంగా జరిగిన ఈ పోటీల్లో శివకుమార్ విజేతగా నిలిచి తొలి బహుమతిని అందుకున్నారు. దాతలు, టీడీపీ నాయకులు వీరారెడ్డి పల్లి ఉప సర్పంచ్ జల్లా గంగిరెడ్డి రూ.10,000 నగదు బహుమతిని ప్రదానం చేశారు. రెండవ స్థానంలో నిలిచిన నాగార్జునకు టీడీపీ నాయకులు కడ్డీల నాగేంద్ర మరియు ముత్యాలు రూ.6,000 బహుమతిని అందజేశారు. మూడవ బహుమతిని శ్రీకర్ సాధించగా, జనసేన కార్యదర్శులు పప్పు వెంకటేష్ మరియు మధు ఆచారి కలిసి రూ.4,000 నగదు ప్రదానం చేశారు. బహుమతులు అందించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువా, మెమెంటోతో సత్కరించారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన యోగా గురువు గరిడి శివన్న, జనార్ధన్ నాయుడును ప్రత్యేకంగా సన్మానించారు. అదేవిధంగా 60 సంవత్సరాలు దాటినా యువకుల్లా కర్రసాము ప్రదర్శించిన ఎరుకల నారాయణ, వెంకటేష్, కమలపాడు గ్రామానికి చెందిన శేఖర్, రామన్నగుడిసెలకు చెందిన బాలరంగడులను కమిటీ సభ్యులు ఘనంగా అభినందించి సన్మానించారు.

## విజన్‌లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం






యాడికి, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
సర్ సి.వి. రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న నిర్వహించే జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని విజన్ విద్యాసంస్థలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్న శాస్త్రీయ ప్రాజెక్టులతో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ప్రాముఖ్యతను వివరిస్తూ, కాంతి ఒక మాధ్యమం ద్వారా ప్రయాణించే సమయంలో అది విక్షేపం చెంది వివిధ తీవ్రతల కిరణాలను ఉత్పత్తి చేస్తుందని, ఈ ఆవిష్కరణ శాస్త్ర రంగంలో విశేష మార్పులకు దారితీసిందన్నారు. రామన్ ఎఫెక్ట్ ఆధారంగా మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులపై పరిశోధనలు సాగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో పాటు మంచి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వ్యవసాయంలో సంప్రదాయ, ఆధునిక పద్ధతులు, ఎయిర్‌పోర్ట్ నమూనా, హ్యూమన్ స్కెల్టన్, గుండె, కిడ్నీ శరీర నిర్మాణ నమూనాలు, ఇండోర్ గేమ్స్ ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. వెటర్నరీ డాక్టర్ సుబ్బారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనా విధానం ప్రశంసనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విజన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## చోళసముద్రం ప్రాథమిక పాఠశాల లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





కూడేరు, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్ దినోత్సవానికి గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి, తెదేపా మండల కన్వీనర్ బోయ మురళి, నాయకులు వడ్డే రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం సర్పంచ్ వడ్డే రమాదేవి ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త అయిన చంద్రశేఖర్ వెంకటరమన్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయనను స్మరించుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు చేసినటువంటి సైన్స్ ప్రయోగాలను వీక్షించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను కూడా అందించారు. అనంతరం మండల కన్వీనర్ బోయ మురళి మాట్లాడుతూ ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకులు దేశంలో ఏకైక నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ భౌతిక శాస్త్రంలో ఆయన ప్రయోగించిన అద్భుతమైన అపారమైన సేవ గుర్తు చేసుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థినిలు వివిధ రకాల సైన్స్ విజ్ఞాన శాస్త్ర విడిభాగాల ఉత్పత్తుల ఉపయోగించి సైన్స్ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన (ప్రాజెక్ట్ వర్కులు) విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులను, ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆయన అన్నారు. భౌతిక శాస్త్రంలో ప్రతి విద్యార్థి సైన్స్ లో ఆలోచన, మేధాశక్తి, ఉన్నప్పుడే సైన్స్ విజ్ఞాన ప్రయోగాలు విజయవంతంగా చేయగలరని భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర వెంకటరామన్ స్ఫూర్తితో ప్రతి విద్యార్థిని సైన్స్ ప్రాజెక్టులలో పరిశోధిస్తూ ప్రయోగాలతో విజయాలకు నాంది పలికి దేశానికి ఆదర్శం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజు, మండల కన్వీనర్ మురళి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని శనివారం రోజున ఎస్సీ కాలనీ నందు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేశారు. ముందుగా కాలనీకు వచ్చిన ఎమ్మెల్యే సునీతమ్మకు టీడీపీ నాయకులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ వారి చేతుల్లో పింఛన్ డబ్బు పెడుతూ..కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్ల పంపిణీ చేయడం పై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సునీతకు ప్రజల నుంచి వినతులు కూడా వచ్చాయి. గతంలో పింఛన్లు తొలగించారని కొందరు, కొత్తగా పింఛన్లు కావాలని మరికొందరు, ఇంటి స్థలాలు, డ్రైనేజీ సమస్యలు వంటివి ఎమ్మెల్యే సునీత దృష్టికి వచ్చాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో పింఛన్ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూసే పరిస్థితి ఉండేదన్నారు. కానీ ఇప్పుడు 1వ తేది ఆదివారం వస్తే.. ఒక రోజు ముందే ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పటికీ అవి రద్దు చేసి.. ఎమ్మెల్యేలంతా పింఛన్ల పంపిణీలో పాల్గొనాలని ముఖ్యమంత్రి చెప్పారన్నారు

## ఎన్టీఆర్ పేదల భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



మంత్రాలయం , ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
కర్నూలు జిల్లా కోసిగి మండలం కందుకూరు గ్రామంలో ఈరోజు ఎన్టీఆర్ పేదల భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్. రాఘవేంద్ర రెడ్డి, మంత్రాలయం ఇంచార్జి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ హాజరై లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమయానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తరెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, అయ్యన్న, నర్సిరెడ్డి వెంకటేశ్, కోసిగయ్య, రామకృష్ణ, జ్ఞానేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

## పలు వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గంలోని పలు వివాహ రిసెప్షన్ కార్యక్రమాలకు శనివారం రోజున మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించా

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందుకొని కన్నుమూసిన వృద్ధురాలు



కూడేరు, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం అరవకూరు గ్రామంలో శనివారం రోజున ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలి కార్యక్రమం చేయడం జరిగింది. అరవకూరు గ్రామంలో ఒక వృద్ధి రాలు చిన్నపరెడ్డిగారి నాగమ్మ ఎన్టీఆర్ బరోసా పింఛన్ అందుకొని ..ఆ...సంబరాన్ని మరవకముందే వృద్ధురాలు మృతి చెందడం జరిగింది

## చిన్న జలాలపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సుధాకర్



శింగనమల, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
సింగనమల శాసనసభ్యురాలు శ్రీ బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు చిన్న జలల పురం.పింఛన్లు పంపిణీలి లిప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకుడు.సుధాకర చిన్న జల్లాపు గ్రామంలో శింగనమల మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సచివాలయ సిబ్బంది నాయకులు కలసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తారీఖున పింఛన్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమని, కార్యక్రమంలో వృద్ధులకు దివ్యాంగులు.పెన్షన్లు అందజేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమవుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సంబంధిత సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తూ లబ్ధిదారులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా పింఛన్లు అందించడం ప్రశంసనీయమని అన్నారు..ఈ కార్యక్రమంల సచివాలయ సిబ్బంది , పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ కాలనీ యందు పెన్సషన్ పండుగా



అనంతపురం, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు ఒకటావా డివిజన్ (ఎర్రనెలకొట్టాల ). నందు తెలుగుదేశం బూత్ కమిటీ ఇంచార్జు చంద్రమౌళి బిల్డర్ రాము బోయ నగేష్. వైకుంత శీనా ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది తో పాటు కూటమి ప్రభుత్వం వచ్చినాటి నుండి ప్రతి పేదవారి నెల ఆఖరికి పెన్సషన్ కోసం ఎదురు చూస్తున నిరుపేద కుటుంబాలకు తోడుగా ఉన్న యన్. టి. ఆర్. భరోసా పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పెన్సషన్ ప్రతి ఇంటికి పంచడం నీరు పేద కళ్ళలో ఆనందం చూస్తూ వారి సంతోషం మా చంద్రబాబు నాయుడు ఆనందం అంటూ పత్రిక ముకంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ తెలుగుదేశం మిత్ర బృదాం పాలుగోన్నారు.

## తారకరామా కొట్టాల నిర్మలా నందా కాలనీ పెన్సషన్ పండుగ



అనంతపురం, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు తారకరామ కొట్టాల నందు తెలుగుదేశం అందరికీ నమస్కారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ సందర్భంగా ఒకటో తారీకు ఆదివారం అయినందున అనంతపురం అర్బన్ శాసనసభ్యులు శ్రీ దగ్గుబాటి ప్రసాద్ ఆదేశాల ప్రకారం ఈనెల 28వ తారీకునే పేద ప్రజలందరికీప్రతి ఇంటికి పెన్షన్దారులందరికీ పండుగ వాతావరణం నెలకొంది ఇందులో భాగంగా ఈరోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు.మూడవ .వ. డివిజన్లో. కారకాపురం కాలనీ. సూరి కొట్టాలు. సాయిబాబా గుడి ఏరియా. నిర్మలానంద నగర్. ఆర్.వి నాయుడు కాల నీ. వేణుగోపాల్ నగర్ ఎక్స్టెన్షన్ ఏరియాలలో సచివాలయ సిబ్బందితో పాటు మేము పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కందుకూరి నాగరాజు డివిజన్ ఇంచార్జ్ కందుకూరి రాధా తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీదేవి సువర్ణ విజయలక్ష్మి ఆరిఫా రఫీ ఎస్ గోపాల్ మురళి శశి కుమార్ హబీబ్ హాజీ భాషమరియు కాలనీ వాసులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## బీజేపీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస ఆచారి నియామకం --- కార్యకర్తల్లో హర్షం



ఆదోని, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస ఆచారి ఎన్నిక కావడం పట్ల పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమైంది. విద్యార్థి దశ నుంచే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, విద్యార్థి–ప్రజా సమస్యలపై పలు ఉద్యమాలు, సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేసిన ఆయనకు దశాబ్దాల సేవలను గుర్తించి పార్టీ ఈ బాధ్యతలు అప్పగించింది.

జిల్లా స్థాయిలో పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం తన ప్రధాన లక్ష్యమని శ్రీనివాస ఆచారి తెలిపారు. యువతను పార్టీ వైపు ఆకర్షిస్తూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యకర్తలతో సమన్వయం పెంచి జిల్లాలో పార్టీ విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానన్నారు.

ఇలాంటి సమర్పిత కార్యకర్తలను గుర్తించి బాధ్యతలు అప్పగించిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రీనివాస ఆచారిని పూలమాలలతో సన్మానించి స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలో పార్టీకి మరింత ఉత్సాహం నింపే నియామకమిదని నాయకులు అభిప్రాయపడ్డారు

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



మంత్రాలయం , ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

ఆదోని మండలం సుల్తానాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రేపు 1వ తేదీ సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమయానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు డయాలసిస్ పొందుతున్న వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 50 చీనీ చెట్లు దగ్ధం



గుంతకల్లు, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

మండలంలోని నాగసముద్రం గ్రామంలో శుక్రవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి రైతు నాగేంద్ర తోటలోని 50 చీనీ చెట్లు కాలిపోయాయి. తనకున్న రెండు ఎకరాల్లో ఏడేళ్ల క్రితం 250 చీనీ మొక్కలను నాటాడు. మూడేళ్ల క్రితమే పంట దిగుబడి ప్రారంభమైంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షార్ట్‌సర్క్యూట్ చోటు చేసుకుని నిప్పు రవ్వలు ఎగిసి పడి మంటల చెలరేగాయి. కంచెకు అనుకుని ఉన్న 50 చీనీ చెట్లు కాలి పోవడంతో రూ.1.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు.

## శ్రీ ఋష్య శృంగమహాముని మరియు శ్రీ రంగరాయలు వారి ఇరువురి జ్ఞాపకార్థంగా 35 వ శనివారం అన్నదానం కార్యక్రమం



శింగనమల, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా శింగనమల మండలం జాతీయ రహదారి, అమరావతి రోడ్డు శింగనమల క్రాస్ లో శ్రీ ఋష్య శృంగమహాముని మరియు శ్రీ రంగరాయలు వారి ఇరువురి జ్ఞాపకార్థంగా 35 వ శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో జె. రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ 35 వారాలు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ ఆ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. ఈరోజున శ్రీ ఋష్య శృంగ మహాముని జ్ఞాపకార్థం స్వామి వారికి పూజాకార్యక్రమాలు నిర్వహించి అనంతరం రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ అన్నదాత అనంతపురం రూ–రల్ మండలం తాటిచెర్ల గ్రామానికి చెందినకీ.శే శ్రీ గడ్డం పుల్లారెడ్డి వీరి భార్య శ్రీమతి గడ్డం వరలక్ష్మి వీరి కుమారులు గడ్డం కృష్ణ వీరి భార్య శ్రీమతి గడ్డం అశ్విని, గడ్డం సతీష్ వీరు 50 కేజీ ల బియ్యం ప్యాకెట్, సరుకులు అందించడం జరిగింది. వీరికి వీరి కుటుంబమునకు ఆదేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము. ఈ 35 వారాలు అన్నదాన కార్యక్రమానికి స్వామివారి భక్తుడు గోవిందరాయుని పేట గ్రామానికి చెందిన ఏకుల ఆది నరసింహులు టమోటాబాక్స్ కూరగాయలు అందిస్తున్నారు. అలాగే అనంతపురం అనంతపురం కాయగూరల నారాయణస్వామి, భాస్కర్ రాయల్, బాబయ్య పచ్చిమిరపకాయలు అందిస్తున్నారు. అలాగే 35 వారాల అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో సింగనమల ఎంపీడీవో శ్రీ భాస్కర్ రాయల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దమట్లగొంది సురేంద్ర యాదవ్, పూజా నారాయణస్వామి,రేకులకుంట రమేష్, అనిత, రామాదేవి, శివపురం పట్రా పెద్ద వెంకటప్ప, పట్రా ప్రసాద్, డాక్టర్ శివశంకర్ రెడ్డి, కానిస్టేబుల్ రాజేష్, సింగనమల హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా లోని ప్రజలు, శింగనమల మండలం మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. వారికి ఆ ఋషి శృంగ మహా–హాముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము.

## ధర్మవరం కేశవనగర్‌లో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హరీష్ బాబు



ధర్మవరం, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

రాష్ట్రంలో ఒక రోజు ముందుగానే నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలోని 8వ వార్డు కేశవనగర్‌లో ఆదివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేశారు. మొదటగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రత్యేక చొరవతో ధర్మవరం పట్టణం 8వ వార్డు కేశవనగర్‌కు చెందిన 13 ఏళ్ల కిడ్నీ వ్యాధిగ్రస్తుడు ఉదయ్ కుమార్‌కు మంజూరైన ₹10,000 పెన్షన్‌ను హరీష్ బాబు స్వ–యంగా అందజేశారు. తీవ్రమైన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి పెన్షన్ మంజూరు చేయించడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. చిన్నారి వైద్య చికిత్సకు ఆర్థికంగా ఉపశమనం కలిగించే ఈ సహాయం కుటుంబానికి ఎంతో ధైర్యం ఇచ్చిందని బాలుడి తల్లిదండ్రులు తెలిపారు. మంత్రి గారి మానవత్వం, సున్నితమైన స్పందనకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేశవనగర్ ప్రాంతంలోని ఇతర ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితులు, జీవన పరిస్థితులు గురించి హరీష్ బాబు ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి జరుగుతోందని ఆయన తెలిపారు. సెలవు దినం కారణంగా ముందస్తు పంపిణీ మార్చి 1 ఆదివారం సెలవు దినం కావడంతో, ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేపట్టినట్లు హరీష్ బాబు వెల్లడించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ గోపి, ఎన్డీఏ కూటమి నాయకులు జూటూరు వెంకటేష్, చెన్నం శెట్టి రమేష్, నరేష్, మణికుమార్, లక్ష్మీనారాయణ అశ్వత్ నారాయణ అనిల్ కుమార్, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలు చింపిన వారికే నామినేటెడ్ పోస్టులా?



మంత్రాలయం, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

పెద్దకడబూరు మండలం పెద్దకడబూరులో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు జి. బజార్ అప్ప, ఉపాధ్యక్షుడు ఆలీ భాష విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తీవ్ర ఆరోపణలు చేశారు. పెద్దకడబూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీని ఏర్పాటు చేయగా, గ్రామానికి చెందిన జీలకర గణేష్ దానిని చింపేశాడని తెలిపారు.

ఈ విషయంపై గణేష్‌ను ప్రశ్నించగా, "చించాను... ఏం చేసుకుంటారో చేసుకోండి" అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం గణేష్ తల్లి జీలకర సావిత్రికి ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్‌గా నామినేటెడ్ పదవి ఇచ్చారని ఆరోపించారు.

ఈ నామినేషన్ విషయంలో జనసేన ఇన్చార్జి బి. లక్ష్మణను అడగగా, "ఆ పేరు నేను ఇవ్వలేదు... ఎవరు ఇచ్చారో కూడా తెలియదు. మంత్రాలయంలో నామినేటెడ్ పోస్టులు నాకు తెలియకుండానే ఇస్తున్నారు. నాకు సమాచారం కూడా ఇవ్వడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.

మండల అధ్యక్షుడు బజార్ అప్ప, ఉపాధ్యక్షుడు ఆలీ భాష మాట్లాడుతూ --- నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జి చింత సురేష్ మంత్రాలయం నియోజకవర్గంలో జోక్యం చేసుకుంటూ నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నాడని ఆరోపించారు. స్థానిక ఇన్చార్జికి తెలియకుండానే నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీ పరువు ప్రతిష్టలు దెబ్బతింటున్నాయని, కార్యకర్తల్లో అయోమయం నెలకొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు.

మంత్రాలయం నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాల్లో బాహ్య జోక్యం ఆగాలని, లేకపోతే పార్టీకి చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## ఆదోని భాష్యం పాఠశాలలో నేషనల్ సైన్స్ డే ఘనంగా




ఆదోని, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

ఆదోని భాష్యం టు పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్ఈఓ మాచాని కవిత హాజరయ్యారు. అలాగే ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫిజిక్స్ లెక్చరర్ నరసన్న పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్ సి.వి. రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్‌ను స్మరించుకుంటూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే సందేశాలు అందించారు. "సైన్స్ నిరంతర ప్రయాణం --- కొత్త ఆవిష్కరణల మూలం", "ప్రతి గొప్ప ఆవిష్కరణ ఒక ఆలోచనతో మొదలై, తెలియని విషయాలను అన్వేషించే అభిరుచితో వృద్ధి చెందుతుంది" అని పేర్కొన్నారు.

భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ రవి ప్రకాష్ మాట్లాడుతూ నేషనల్ సైన్స్ డే కేవలం వేడుక మాత్రమే కాకుండా దేశ స్వయంసమృద్ధికి సైన్స్ పునాది అని గుర్తుచేసే రోజు అన్నారు. ఇది యువతలో "ఏమిటి?", "ఎందుకు?" అని ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేలా ప్రేరేపిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అంజి, హెచ్ఎం మహేశ్వరి, సైన్స్ ఉపాధ్యాయులు నాగరాజు, జ్యోతి, విరుపాక్షి, నవీన్, ఆయేషా, వినోద్, రాఘవేంద్ర, బలరాం తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ఎమ్మెల్యే డా. పార్థసారధి వాల్మీకి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



ఆదోని, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యే డా. పార్థసారధి వాల్మీకి త్వరగా కోలుకోవాలని కోరుతూ పెద్ద తుంబలం గ్రామంలో ఉన్న శ్రీ జానకి కోదండ రాముల స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు "భారత్ మాతాకీ జై -- జై శ్రీరామ్" నినాదాలతో స్వామివారిని ప్రార్థిస్తూ ఎమ్మెల్యేకు ఆయురారోగ్యాలు కలగాలని కోరారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి, ఎమ్మెల్యే పై శ్రీ కోదండ రాముల స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ప్రార్థించారు. గ్రామ పెద్దలు, నాయకులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు.

ఈ పూజా కార్యక్రమంలో కొండాపురం నర్సిరెడ్డి, బసయ్య, వీరేష్, మదలాపూర్ మయ్య, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య జరిగింది.

జై శ్రీరామ్




## మాదిగలపై దాడులు, హత్యలు ఆపాలి --- రాష్ట్రవ్యాప్తంగా వినతిపత్రాల ఉద్యమం త్వరలో: జై భీమ్ ఎమ్మార్పీఎస్



మంత్రాలయం , ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిగలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అఘాయిత్యాలను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వినతిపత్రాల ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ప్రకటించింది. కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలోని మంత్రాలయం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడారు.

రాష్ట్రంలో ఆధిపత్య కులాలు దళితులు, గిరిజనుల మధ్య --- ముఖ్యంగా మాదిగల ఐక్యతను దెబ్బతీసే కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "విభజించి పాలించు" విధానంతో చీలికలు సృష్టిస్తూ మాదిగలపై దాడులు, హత్యలు, మానభంగాలు పెరుగుతున్నాయని, ప్రతి 72 గంటలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్న దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన ఐక్యత మార్గంలో మాదిగలు ఒకటై రాజ్యాధికార సాధన కోసం పోరాడాల్సిన అవ–సరం ఉందని పిలుపునిచ్చారు. మాదిగలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ అధికార, ప్రతిపక్ష పార్టీల నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు వినతిపత్రాలు అందజేసే కార్యక్రమాన్ని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని చెప్పారు.

ఈ సమావేశంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి రత్నం మాదిగ, మంత్రాలయం నియోజకవర్గ నాయకులు మారెప్ప, నాగేంద్ర, టౌన్ అధ్యక్షులు గోపాల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలపై దాడులు, హత్యలు ఆపాలి --- రాష్ట్రవ్యాప్తంగా వినతిపత్రాల ఉద్యమం త్వరలో: జై భీమ్ ఎమ్మార్పీఎస్



ఆదోని, ఫిబ్రవరి 28 (అనంత ప్రభ)

ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శాంతియుతంగా, సజావుగా జరిగింది. గ్రామ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కొండాపురం నర్సిరెడ్డి, షరీఫ్, ఖాదర్, శంకరయ్య, ఈరన్న, వీరేష్ తదితరులు పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని వృద్ధులు, విధవులు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రతి అర్హుడికి ఆర్థిక భరోసా కల్పించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. పింఛన్ల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి లబ్ధిదారుడికి సమ–యానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని గ్రామ సచివాలయ సిబ్బంది పేర్కొన్నారు.

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి నాయకత్వంలో ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కార్యకర్తలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.


రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పాలన కొనసాగిస్తున్నారని నాయకులు వివరించారు. సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఎన్టీఆర్ భరోసా వంటి పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సామాజిక న్యాయం, పారదర్శకత, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.

పింఛన్లు సమయానికి అందడంతో గ్రామ ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. "పింఛన్ సమయానికి అందడం వల్ల మా కుటుంబానికి ఎంతో సహా–యం అవుతోంది" అని గ్రామ వృద్ధులు పేర్కొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ-ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ-ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ-ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com